www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం

**హైదరాబాద్ జూలై 22 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద ఈరోజు ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. సీత వాగులోకి నీరు చేరడంతో నార చీరల ప్రాంతానికి పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.



సంపుటి: 01 సంచిక: 126 హైదరాబాద్ శుక్రవారం 25-07-2025 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

# ఇందిరమ్మ ఇండ్లకు రోజుకో నిబంధన!

- లబ్ధిదారులతో ఆఫీసర్ల చెలగాటం
- నిర్మాణం కనీసం 600 చదరపు అడుగులుండాలంటున్న సిబ్బంది
- రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గరిష్ఠ పరిమితి ప్రకారం 650 చదరపు అడుగులు
- పీఎంఆర్‌వై నిబంధనల ప్రకారం కార్పెట్ ఏరియా 30 చ.మీ.లు
- ఇప్పటికే 20 వేల ఇండ్లు రద్దు
- కోర్టుకు వెళ్తామంటున్న లబ్ధిదారులు




**హైదరాబాద్ జూలై 24(సిద్దిపేట పవర్):**

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రోజుకో నిబంధన తెరపైకి వస్తున్నది. క్షేత్రస్థాయి అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను తుంగలోతొక్కి లబ్ధిదారులతో చెలగాటం ఆడుతున్నారు. నిర్మాణ వైశాల్యం (బిల్టప్ ఏరియా) గరిష్ఠంగా 650 చదరపు అడుగుల (ఎస్ఎఫ్‌టీ) మేర ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు చెప్తుండగా, అంతకన్నా తక్కువ వైశాల్యంలో ఉంటే నిధులు మంజూరుచేసేది లేదని అధికారులు

...మిగతా 3లో

## బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో కీలక పరిణామం!

- బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌ను కేంద్ర హోంశాఖకు పంపించిన గవర్నర్
- న్యాయ సలహా కోసం కేంద్ర హోంశాఖకు పంపిన జిష్ణుదేవ్ వర్మ
- సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు



2




2

## తెలంగాణ దేశానికే రోల్ మోడల్..!

- ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం

## కాంగ్రెస్–బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు మళ్లీ బయటపడ్డాయి.

రాజకీయాలకు ప్రజాస్వామ్యం బలవుతోంది!



3

## ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా అర్హులకే పెన్షన్

- పెన్షన్ల పంపిణీలో ఫేషియల్ రికగ్నిషన్ కీలకం
- నిజమైన లబ్దిదారులకే పథకాల లాభాలు చేరేలా చర్యలు
- మహిళా సంక్షేమానికి వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్లు, భీమా పథకాలు
- 'చేయూత' పెన్షన్ ప్రభుత్వ సామాజిక బాధ్యత: మంత్రి సీతక్క



2

## దేశీయంగా పెరిగిన యూరియా ఉత్పత్తి

- ఆరు కొత్త ప్లాంట్లలో యూరియా ఉత్పత్తి
- 2023–24 ఆర్థిక సంవత్సరంలో 314.07 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి
- త్వరలో ఆర్ఎఫ్‌సీఎల్‌లో సల్ఫర్ కోటెడ్ యూరియా




2

**హైదరాబాద్ జూలై 24(సిద్దిపేట పవర్):**

దేశీయంగా ఎరువుల ఉత్పత్తి లక్ష్యంగా మేకింగ్ ఇండియాలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2014-15 ఆర్థిక సంవత్సరంలో ఆరు కొత్త యూరియా యూనిట్లను స్థాపించింది. ప్రతీ యూనిట్ ఉత్పత్తి సామర్థ్యం 12.7 లక్షల మెట్రిక్ టన్నులు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్), ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, బిహార్‌లోని హిందుస్థాన్ ఉర్వారక్ రసాయన్ లిమిటెడ్ (హెచ్‌యూఆర్ఎల్), గోరక్‌పూర్‌లోని

## అగ్రవర్ణాలను కూర్చోబెట్టి మాట్లాడాం.. కాంగ్రెస్ ఉంటేనే అన్నీ ఉంటాయి


- భారత్ జోడో యాత్రలో ప్రజల కోరికలను రాహుల్ తెలుసుకున్నారు
- తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ కులగణనపై హామీఇచ్చారు
- దేశానికి ఒక దిశను చూపించే విధంగా కులగణన చేపట్టాం
- దాదాపు వందేళ్ల తర్వాత కులగణన ప్రక్రియ చేపట్టడం జరిగింది
- అగ్రవర్ణాలను కూర్చోబెట్టి మాట్లాడాం.. అన్ని విషయాలు అర్థమయ్యేలా చెప్పాం
- కాంగ్రెస్ ఉంటేనే అన్నీ ఉంటాయి : సీఎం రేవంత్ రెడ్డి



3

## ప్రైవేటు ట్యాపింగ్... దొంగచెవుల దందా

- నగరంలో 2 చోట్ల ఇజ్రాయిల్ ఇంటర్‌సెప్టర్స్
- పోలీసు ప్రధాన కార్యాలయంలోనే సర్వర్
- 'ముఖ్య'నేత ప్రధాన అనుచరుడి పర్యవేక్షణ
- రేవంత్‌రెడ్డి సర్కారు నిర్వాకమిది
- కీలక నేతలు, ప్రజాప్రతినిధులపై నిఘా
- పోలీసులకు అప్పగిస్తే ఇబ్బందులని జాగ్రత్త
- మంత్రులు, ఇతరులకు చెప్తారని భయం



2

## తాను చేస్తే ఒప్పు.. ఇతరులైతే తప్పా?

- ఫోన్‌ట్యాపింగ్‌పై బీఆర్ఎస్‌ను బద్నాం చేసిన రేవంత్‌రెడ్డి
- ఇప్పుడు ఫోన్‌ట్యాపింగ్ తప్పుకాదంటూ సమర్థన
- అది ఇల్లీగల్ కానప్పుడు కేసులెందుకు, దర్యాప్తులెందుకు?
- అధికారులకు, వారి కుటుంబాలకు క్షమాపణలు చెప్తారా?
- సీఎం వ్యాఖ్యలపై వెల్లువెత్తుతున్న విమర్శలు





2

# ప్రైవేటు ట్యాపింగ్... దొంగచెవుల దందా

- నగరంలో 2 చోట్ల ఇజ్రాయిల్ ఇంటర్‌సెప్టర్స్
- పోలీసు ప్రధాన కార్యాలయంలోనే సర్వర్
- 'ముఖ్య'నేత ప్రధాన అనుచరుడి పర్యవేక్షణ
- రేవంత్‌రెడ్డి సర్కారు నిర్వాకమిది
- కీలక నేతలు, ప్రజాప్రతినిధులపై నిఘా
- పోలీసులకు అప్పగిస్తే ఇబ్బందులని జాగ్రత్త
- మంత్రులు, ఇతరులకు చెప్తారని భయం

**హైదరాబాద్ జూలై 24(సిద్దిపేట పవర్):**

ఫోన్‌ట్యాపింగ్.. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ వర్గాలను కుదిపేస్తున్న అంశమిది. అధికారదర్పం దేవుడెరుగు.. మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు కాంగ్రెస్‌లోని కీలక నేతలంతా నీడను సైతం నమ్మలేని భయాందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. ఏ ఇద్దరు కలిసినా దీనిపైనే చర్చ జరుగుతుండటంతో అసలు ఫోన్‌ట్యాపింగ్‌పై కూపీ లాగేందుకు ప్రయత్నించిన కొందరు కీలక మంత్రులు షాక్‌కు గురయ్యే వాస్తవాలు వెల్లడైనట్టు తెలిసింది. 'ముఖ్య' నేత ప్రధాన అనుచరగణం చేతిలో ఈ వ్యవస్థ పనిచేస్తున్నదని విన్నవారికి దిమ్మతిరిగినట్టు సమాచారం. ఇందుకోసం అత్యాధునిక పరికరాలు దిగుమతి చేసుకున్న సదరు 'గణం' నగరంలోని రెండు ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేసి ఫోన్‌ట్యాపింగ్ కొనసాగిస్తున్నట్టు తెలిసింది. గతంలో 'ముఖ్య'నేతకు సంబంధించిన సోషల్ మీడియాను నిర్వహించిన వ్యక్తి ఇప్పుడు ఫోన్‌ట్యాపింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నట్టు సమాచారం. 'ధనుష్ టు పెదరాయుడు.. పెదరాయుడు టు ధనుష్' అన్నట్టు ఆ వ్యక్తి కేవలం బాస్ సూచనలను పాటిస్తూ.. ఆయనకే నేరుగా రిపోర్టు చేస్తున్నట్టు తెలిసింది. దీంతో కించిత్తు లీకేజీ లేకుండా వ్యవహారం అత్యంత గుట్టుగా, సురక్షితంగా సాగుతున్నది.

**పోలీసుశాఖతో సంబంధం లేకుండా**

ప్రజాపాలనలో ప్రజలకు స్వేచ్ఛ మాట ఎలా ఉన్నా! తాము ఏలికలం అని చెప్పుకుంటున్న వారికే ప్రస్తుతం స్వేచ్ఛ కరువైంది. ముఖ్యంగా ఫోన్‌లో మనసులోని మాట చెప్పుకునే పరిస్థితులు లేకపోవడం వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. కొంతకాలంగా మంత్రులు... ఎమ్మెల్యేలు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా జరుగుతున్న ఫోన్‌ట్యాపింగ్ చాలామందికి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నది. తాజాగా బయటికొస్తున్న మరికొన్ని సంచలన విషయాలు సదరు నేతలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. చివరకు కాంగ్రెస్ దూత ఫోన్‌ను సైతం రాడార్‌లోకి తెచ్చారంటే.. ట్యాపింగ్ ప్రక్రియ ఏ స్థాయిలో సాగుతున్నదో అర్థం చేసుకోవచ్చని అధికార పార్టీ నేతలు గుసగుసలాడుకుంటున్నారు.

అస లు పోలీసు శాఖతోనే సంబంధం లేకుండా ట్యాపింగ్ కోసం సమాంతరంగా ఒక ప్రైవేటు వ్యవస్థనే ఏర్పాటుచేశారనే విష యం బయటపడినట్టు తెలిసింది. కొన్ని నెలల కిందటనే నగరంలోని రెండు చోట్ల ఈ వ్యవస్థల్ని ఏర్పాటుచేసి ట్యాపింగ్ ప్రక్రియ విస్తృతంగా కొనసాగిస్తున్నట్టు పలువురు చెప్పుకుంటున్నారు. ఇందుకు ఇజ్రాయెల్‌లో తయారైన పరికరాలను అమెరికా నుంచి దిగుమతి చేసుకున్నట్టు తెలిసింది. నగరంలోని రెండు ప్రాంతాల్లో ఇంటర్ సెప్టర్స్, రికార్డర్స్, టెలికం సర్వీసు ప్రొవైడర్లు వినియోగించే కేబుల్స్, భారీ సామర్థ్యం ఉన్న హార్డ్‌డిస్క్‌లతో కంప్యూటర్లను ఏర్పాటు చేశారని సమాచారం. ఈ ప్రైవేటు ట్యాపింగ్‌కు సంబంధించిన ప్రధా న సర్వర్‌ను మాత్రం ఓ పోలీసు కార్యాలయంలో ఉంచినట్టు తెలిసింది. మాదకద్రవ్యాల నియంత్రణ కోసమే దీనిని వినియోగిస్తున్నామని బయటికి చెప్తున్నారని అంటున్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ఈ సర్వర్ సేవలను 1020 శాతం వినియోగించుకుంటుండగా.. ప్రైవేటు ట్యాపింగ్ కోసమే ప్రధానంగా దీనిని వినియోగిస్తున్నట్టు తెలుస్తున్నది.

**'ముఖ్య'నేత అనుచరుడి కనుసన్నల్లో**

పోలీసుల ద్వారా ఫోన్‌ట్యాపింగ్ చేయి స్తే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయనే అనుమానంతోనే ప్రస్తుతం 'ముఖ్య' నేత వ్యవహారమంతా ప్రైవేటుగా నడిపిస్తున్నారని పార్టీవర్గాల్లో చర్చ జరుగుతున్నది. పైగా మంత్రులు, ఇతరులకు పోలీసుల ద్వారా విషయం బయటికి పొక్కే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని పూర్తిగా ప్రైవేటు ట్యాపింగ్‌కే మొగ్గు చూపుతున్నారని అంటున్నారు. ఏదైనా తేడా వచ్చినపుడు వెంటనే రెండుచోట్ల నుంచి ఆ పరికరాలను తరలించడం.. రహస్యంగా వాటిని ధ్వంసం చేయడం సులువు అవుతుందనేది వారి వ్యూహంగా ఉందని పార్టీ నేతలు కొందరు చెప్పుకొస్తున్నారు. ప్రైవేటుగా ట్యాపింగ్ జరుగుతుండటంతో బా ధిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఎవరిని ప్రశ్నించాలో తెలియక అయోమయంలో పడిపోయా రు. పోలీసుల ద్వారా ఈ వ్యవహారం జరుగుతుంటే అధికారులను హెచ్చరించవ చ్చు. కానీ ఇప్పుడు ఆ ప్రైవేటు వ్యక్తి ఎవ రో తెల్వదు? ఒకవేళ అనుమానం ఉన్నప్పటికీ ప్రశ్నించే పరిస్థితి ఉండదు. వీటికి ఆధారాలు దొరకవు. దీంతో బాధిత ప్రజాప్రతినిధులంతా ప్రైవేటు ట్యాపింగ్ తలచుకొని తలలు పట్టుకుంటున్నారు.

**పైకి కనిపించేలా ఇంటెలిజెన్స్ నిఘా**

మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ప్రధాన వ్యక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ నిఘా ఉంటుందనేది బహిరంగ రహస్యం. దీనిని తలదన్నేరీతిలో ఇప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు కొందరు వ్యక్తుల ఫోన్లను ప్రైవేటు ట్యాపింగ్ చేస్తున్నారనేది మంత్రుల స్వీయానుభవం ద్వారా బయటికొచ్చింది. దీనిపై సౌత్ ఫస్ట్ కథనాన్ని కూడా వెలువరించింది. మంత్రులు ఎక్కడికి వెళుతున్నారు? ఎవరిని కలుస్తున్నారు? అనేది ప్రభుత్వ పెద్దకు చేరుతుంది. కాకపోతే ఇద్దరు మంత్రులు ఫోన్‌లో మాట్లాడుకున్న విషయాల్ని ముఖ్య నేత మరో మంత్రికి చెప్పడంతో విషయం బయటికి పొక్కిందని ఆ కథనం పేర్కొంది. ఒక మంత్రి అధిష్ఠానానికి చేసిన ఫిర్యాదు వివరాలను కూడా ముఖ్య నేత నోటి నుంచి విన్న మంత్రి ఫోన్ ట్యాపింగ్‌ను సహచర మంత్రులకు ధ్రువీకరించినట్టు తెలిసింది.



# తాను చేస్తే ఒప్పు.. ఇతరులైతే తప్పా?

- ఫోన్‌ట్యాపింగ్‌పై బీఆర్ఎస్‌ను బద్నాం చేసిన రేవంత్‌రెడ్డి
- ఇప్పుడు ఫోన్‌ట్యాపింగ్ తప్పుకాదంటూ సమర్థన
- అది ఇల్లీగల్ కానప్పుడు కేసులెందుకు, దర్యాప్తులెందుకు?
- అధికారులకు, వారి కుటుంబాలకు క్షమాపణలు చెప్తారా?
- సీఎం వ్యాఖ్యలపై వెల్లువెత్తుతున్న విమర్శలు

**హైదరాబాద్ జూలై 24(సిద్దిపేట పవర్):**





తాను చేస్తే ఒప్పు.. ఇతరులు చేస్తే తప్పు అన్నట్టుగా ఉంది సీఎం రేవంత్‌రెడ్డి ధోరణి. బీఆర్ఎస్ హయాంలో ఫోన్‌ట్యాపింగ్ నేరం, ఘోరమంటూ గగ్గోలు పెట్టిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఫోన్‌ట్యాపింగ్ అసలు తప్పే కాదని తేల్చేశారు. తమ ప్రభుత్వం కూడా ఫోన్లు ట్యాప్ చేస్తున్నదని పరోక్షంగా అంగీకరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్లు వింటున్నది, ట్యాప్ చేస్తున్నదంటూ ఎన్నికల ముందు, తర్వాత బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి చేయని దుష్ప్రచారం లేదు, పెట్టని కేసు లేదు. ఒకవిధంగా బీఆర్ఎస్‌ను, కేసీఆర్ కుటుంబాన్ని బద్నాం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని రాజకీయ అస్త్రంగా ఉపయోగించుకున్నారు.

కానీ అప్పుడు తప్పనిపించిన ఫోన్‌ట్యాపింగ్.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారులో ఆయనకుతప్పు కాదనిపిస్తున్నది. ఫోన్‌ట్యాపింగ్ చట్ట వ్యతిరేకం కాదని, తప్పుకాదని ఆయనే స్వయంగా వెల్లడించారు. కాకపోతే అనుమతి తీసుకొని చేయాల్సి ఉంటుందని సెలవిచ్చారు. ఈ మేరకు ఢిల్లీలో బుధవారం మీడియాతో చిట్‌చాట్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దిగజారుడు రాజకీయాలు చేయడం ఆయనకు మాత్రమే సాధ్యమంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇప్పుడు తప్పు కానప్పుడు...అప్పుడెలా తప్పవుతుంది ?

ఫోన్‌ట్యాపింగ్ తప్పుకాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా వెల్లడించడంతో గతంలో ఆయన చేసిన ఆరోపణలపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. ఫోన్‌ట్యాపింగ్ చేయడం ఇప్పుడు తప్పు కానప్పుడు అప్పుడెలా తప్పవుతుందని ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి అప్పుడు కూడా ప్రభుత్వమే ఫోన్లు ట్యాప్ చేసింది తప్ప వ్యక్తిగతంగా ఎవరూ చేయలేదు. ఆ వివరాలను కూడా ఎక్కడా బహిర్గతం చేయలేదు. ప్రభుత్వం ట్యాప్ చేస్తున్నదంటే దీనికి సహజంగానే అనుమతి ఉంటుంది. అనుమతి తీసుకొని ఫోన్లు ట్యాప్ చేస్తే తప్పులేదన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల ప్రకారం ఆనాడు ప్రభుత్వం చేసిన ట్యాపింగ్ కూడా తప్పుకాదని తేలిపోయింది.

వాస్తవానికి సంఘ విద్రోహశక్తులు, ఉగ్రవాదులు, డ్రగ్స్ రవాణాదారులు, తీవ్రవాదులు ఇలా విద్రోహశక్తుల నుంచి రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాల పాలనలో ఫోన్‌ట్యాపింగ్ ఒక భాగం. కానీ దీన్ని ఏదో పెద్ద తప్పు కింద చిత్రీకరించి.. దీనికి రాజకీయరంగు పులిమిన రేవంత్‌రెడ్డి ఎన్నికల అస్త్రంగా వినియోగించారనే విమర్శలున్నాయి. వాస్తవానికి ఫోన్‌ట్యాపింగ్ తప్పుకాదనే అంశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అప్పుడు కూడా తెలుసని, కానీ ప్రజల్లో బీఆర్ఎస్‌ను, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను బద్నాం చేసేందుకు అసలు విషయాన్ని దాచేసి తప్పుడు ప్రచారం చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**అధికారులను బలిపెట్టారు..**
**క్షమాపణలు చెప్తారా ?**

ఓవైపు ఫోన్‌ట్యాపింగ్ తప్పుకాదని చెప్తున్న సీఎం రేవంత్‌రెడ్డి మరోవైపు ఇదే అంశంపై కేసులు నమోదు చేసి దర్యాప్తులు చేపట్టడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రేవంత్‌రెడ్డి రాజకీయ కుట్రలో అధికారులు బలైపోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఫోన్‌ట్యాపింగ్ సాకుతో పలువురు పోలీసు అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు కేసులు బనాయించింది. వారిని జైళ్లలో వేసి.. కోర్టుల చుట్టూ తిప్పుతున్నది. విచారణల పేరుతో ముప్పుతిప్పలు పెడుతున్నది.

వారిపై ద్రోహుల ముద్రవేయడంతోపాటు మానసికంగా కుంగదీసి.. నైతికంగా దెబ్బతీసే ప్రయత్నం చేసింది. వాస్తవానికి ట్యాపింగ్‌లో పాల్గొన్న అధికారుల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు రావొద్దనే నిబంధన ఉంటుంది. ఒకవేళ వారి పేర్లు బయటికొస్తే సంఘ విద్రోహశక్తుల నుంచి వారికి హాని కలుగుతుందనే ఉద్దేశంతో వారి పేర్లను అత్యంత రహస్యంగా ఉంచుతారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు మాత్రం ఇవేవీ పట్టకుండా అధికారుల పేర్లను బహిర్గతం చేసింది. వారిపై కేసులు బనాయించి జైళ్లలో వేసింది.

దీంతో అధికారులతోపాటు వారి కుటుంబాలు ఎంతో మనోవేదనకు గురయ్యాయి. రేవంత్‌రెడ్డి సర్కారు చర్యల్ని కేంద్ర ప్రభుత్వం కూడా తప్పుపట్టింది. అధికారుల పేర్లు బయటపెట్టొద్దని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకొవద్దని కూడా సూచించినట్టు తెలిసింది. అయినా బీఆర్ఎస్‌పై కోసం, కేసీఆర్, కేటీఆర్‌పై అక్కసుతో అధికారులను బలిపెట్టే ప్రయత్నం చేశారనే విమర్శలున్నాయి. మరిప్పుడు ట్యాపింగ్ తప్పుకాదని చెప్పిన రేవంత్‌రెడ్డి.. అధికారుల విషయంలో చేసింది తప్పేనని ఒప్పుకుంటారా? వారికి, వారి కుటుంబాలకు క్షమాపణ చెప్తారా? అని రాజకీయ పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాలు అధికారులపై ఈ విధంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడితే దేశ, రాష్ట్ర రక్షణ కోసం నిర్వహించే రహస్య ఆపరేషన్లలో పాల్గొనేందుకు ఎవరు ముందుకొస్తారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**టార్గెట్ బీఆర్ఎస్.. రాజకీయ డ్రామా**

ఫోన్‌ట్యాపింగ్ తప్పుకాదని సీఎం రేవంత్‌రెడ్డి అంగీకరించడంతో ప్రస్తుతం ఆ అంశంపై కాంగ్రెస్ సర్కారు ఆడుతున్నదంతా రాజకీయ డ్రామా అనేది తేలిపోయింది. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికి సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్‌ట్యాపింగ్ అంశాన్ని రాజకీయ అస్త్రంగా వాడుకున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అధికారాన్ని ఉపయోగించి ఇదే అంశంతో బీఆర్ఎస్‌ను మరింత ఇరుకున పెట్టే పన్నాగానికి తెరలేపారనే అభిప్రాయాలున్నాయి. ఇందులో భాగంగానే కేటీఆర్ ఫోన్లు ట్యాప్ చేయించారంటూ, వాళ్ల ఫోన్లు, వీళ్ల ఫోన్లు ట్యాప్ అయ్యాయంటూ రోజుకో డ్రామాను రక్తికట్టించారు. దీనికితోడు విచారణలు, కేసుల పేరుతో రాజకీయ డ్రామాను మరింత పీక్‌కు తీసుకెళ్లారనే విమర్శలున్నాయి. ఇప్పుడు సీఎం వ్యాఖ్యలతో ఇదంతా కూడా డ్రామాయేనని, కేసీఆర్‌ను, కేటీఆర్‌ను బద్నాం చేయడానికేనని తేలిపోయింది.

**కాంగ్రెస్ మంత్రుల ఫోన్లు ట్యాప్...**
**అందుకే 'తప్పుకాదు' వాదనా..?**

కొద్దినెలలుగా రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ అవుతున్నాయనే చర్చ జోరుగా జరుగుతున్నది. ఇందుకు బలం చేకూర్చేలా అనేక ఘటనలు బయటికొస్తున్నాయి. ఇటీవల ఇద్దరు మంత్రులు ఫోన్‌లో మాట్లాడుకున్న మాటలన్నీ ప్రభుత్వంలోని కీలక నేతకు చేరినట్టు తెలిసింది. ఆ ఇద్దరు మంత్రుల్లో ఒకరు సదరు ముఖ్యనేత వద్దకు వెళ్లగా ఆ ఇద్దరు మాట్లాడుకున్న మాటలను పొల్లు పోకుండా చెప్పినట్టు తెలిసింది. దీంతో అవాక్కయిన సదరు మంత్రి తన ఫోన్ ట్యాప్ అయిందని నిర్ధారించుకొని ఇకపై తాను ఫోన్ వాడకూడదని నిర్ణయించుకున్నారు.

తన సిమ్ తీసేసిన ఆయన ప్రస్తుతం ఫోన్ వాడటం పూర్తిగా మానేశారు. కాంగ్రెస్‌లోని ఓ కీలక మహిళా నేత 'మేడమ్' ఫోన్ సైతం ట్యాప్ అయినట్టు ప్రచారం జరిగింది. దీంతో ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం పార్టీలో, ప్రభుత్వంలో ముసలం పుట్టించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దీన్ని కప్పిపుచ్చుకునేందుకే ఫోన్‌ట్యాపింగ్ తప్పుకాదు అనే వాదనను తెరపైకి తీసుకొచ్చారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఫోన్‌ట్యాపింగ్ తప్పు అంటూ గగ్గోలు పెట్టిన సదరు నేత.. ఇప్పుడు తప్పుకాదంటూ సన్నాయి నొక్కులు నొక్కడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# దేశీయంగా పెరిగిన యూరియా ఉత్పత్తి

మొదటిపేజీ తరువాయి

సింధ్రీ, గ్రీన్‌ఫీల్డ్ యూరియా ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.

దేశవ్యాప్తంగా 25 గ్యాస్ ఆధారిత యూ రియా యూనిట్లను స్థాపించారు. దీంతో 2014-15 ఆర్థిక సంవత్సరంలో 225 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి.. 2023-24లో రికార్డుస్థాయిలో 314.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి పెంచడానికి ఇవి దోహదపడ్డాయి. ఏటా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుండడంతో.. దిగుబడి పెంచేందుకు యూ రియా వినియోగం అధికమైంది. ఫలితంగా కొన్ని రాష్ట్రాలలో యూరియా కొరత ఏర్పడుతోంది.

**అందుబాటులోకి దేశీయ యూరియా..**

2023-24 ఆర్థిక సర్వే ప్రకారం భారత వ్యవసాయ రంగం.. జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి ఉపాధినిస్తోంది. గతంలో వ్యవసాయ రంగానికి అవసరమయ్యే యూరియా తయారీ కోసం వివిధ రసాయనాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవారు. దిగుమతి సుంకాలు, రవాణాతో ధరలు అధికంగా ఉండడంతో రైతులపై ఆర్థిక భారం పడేది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన విధానంతో సబ్సిడీ పథకాలతో దేశీయంగా యూరియా, డీఏపీ, సేంద్రియ ఎరువులను రైతులకు అందుబాటులోకి తెచ్చారు.

**ప్రారంభానికి నోచుకోని సల్ఫర్ కోటెడ్ యూరియా..**

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ కర్మాగారంలో ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల నీమ్ కోటెడ్ యూరియాను తయారు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సల్ఫర్ కోటెడ్ యూరియా ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తోంది. ఇందుకోసం రూ.150 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.అయితే, సల్ఫర్ కోటెడ్ యూరియాను ఉత్పత్తి చేసేందుకు మరోకొత్త ప్రాజెక్టు నిర్మించాల్సి ఉంది. నేటివరకు పనులు ప్రారంభం కాలేదు. కేంద్ర ఎరువులు రసాయనాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక చొరవ చూపి.. రామగుండం ఫెర్టిలైజర్స్ కెమికల్ లిమిటెడ్ కర్మాగారంలో త్వరితగతిన సల్ఫర్ కోటెడ్ యూరియా ఉత్పత్తి ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# తెలంగాణ దేశానికే రోల్ మోడల్..!

**న్యూఢిల్లీ జూలై 24(సిద్దిపేట పవర్):**

ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు చేపట్టారు. ఇక సమావేశం అనంతరం మల్లికార్జున ఖర్గే సోషల్ మీడియా వేదికగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే పై ప్రశంసలు గుప్పించారు. ఇందులో భాగంగా.. తెలంగాణలో బలహీన వర్గాల సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ట్విట్టర్‌లో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశం పై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఖర్గే ట్వీట్‌లో.. న్యాయం కోసం రాహుల్ గాంధీ నేతృత్వంలోని మా పోరాటం ఎప్పటినుంచో కొనసాగుతోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఇడబ్ల్యుఎస్ వర్గాల ప్రజలకు ధ్వని ఇచ్చే ఉద్యమం ఇది అని తెలిపారు. దేశ జనాభాలో అధిక శాతం ఈ వర్గాలు కలిగి ఉన్నా.. కార్పొరేట్ రంగం, న్యాయవ్యవస్థ, ముఖ్యమైన పాలనా వ్యవస్థలలో వీరికి ప్రాధాన్యత లేదని ఆయన విమర్శించారు. అలాగే కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వెనుకబడిన వర్గాల పోస్టులు గురించి ప్రస్తావిస్తూ.. ప్రొఫెసర్ ఉద్యోగాల్లో 80% OBC పోస్టులు, STలకు సంబంధించిన 83% పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్రం స్వయంగా పార్లమెంటులో తెలిపిందన్నారు. ఇది సామాజిక న్యాయానికి తీవ్ర విఘాతం అని అభిప్రాయపడ్డారు.


అలాగే దేశవ్యాప్తంగా కుల జనాభా లెక్కలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అంతేకాకుండా 50% రిజర్వేషన్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి లోనై కుల గణన నిర్వహించేందుకు అంగీకరించినా, 50 శాతం పరిమితిని తొలగించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక-ఆర్థిక సర్వే గురించి మాట్లాడుతూ, తెలంగాణ చేపట్టిన శాస్త్రీయ సర్వే దేశానికి రోల్ మోడల్ కావాలని ఖర్గే అభిప్రాయపడ్డారు. దాని ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థలలో ఓబీసీలకు 42% రిజర్వేషన్లు సిఫారసు చేసిందని.. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నదని ఆయన గుర్తు చేశారు.



## బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో
# కీలక పరిణామం!

- బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌ను కేంద్ర హోంశాఖకు పంపించిన గవర్నర్
- న్యాయ సలహా కోసం కేంద్ర హోంశాఖకు పంపిన జిష్ణుదేవ్ వర్మ
- సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్ జూలై 24(సిద్దిపేట పవర్):**



42 శాతం బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో ఒక కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌ను న్యాయ సలహా నిమిత్తం కేంద్ర హోంశాఖకు పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌ను ఆమోదం కోసం గవర్నర్‌కు పంపించగా, తాజాగా ఆయన దానిని కేంద్ర హోంశాఖకు పంపించారు. దీనితో బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది.

సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అదే సమయంలో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకు వెళతామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పరిస్థితుల్లో గవర్నర్ ఆర్డినెన్స్‌ను కేంద్రానికి పంపించడం చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణలో సెప్టెంబరు 30లోగా స్థానిక ఎన్నికలు జరపాలని ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే.

# ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా అర్హులకే పెన్షన్

- పెన్షన్ల పంపిణీలో ఫేషియల్ రికగ్నిషన్ కీలకం
- నిజమైన లబ్ధిదారులకే పథకాల లాభాలు చేరేలా చర్యలు
- మహిళా సంక్షేమానికి వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్లు, భీమా పథకాలు
- 'చేయూత' పెన్షన్
  ప్రభుత్వ సామాజిక బాధ్యత: మంత్రి సీతక్క

**హైదరాబాద్ జూలై 24(సిద్దిపేట పవర్):**



తెలంగాణ రాష్ట్రంలో చేయూత పెన్షన్ల పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చేందుకు కొత్త టెక్నాలజీని ఉపయోగించుకోవాలని రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ప్రజా భవన్‌లో చేయూత పెన్షన్ల పంపిణీపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి సెర్ప్ (SERP) సీఈవో దివ్యా దేవరాజన్, డైరెక్టర్ గోపి, జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్లు హాజరయ్యారు.

పెన్షన్ల పంపిణీలో నూతన టెక్నాలజీని తప్పనిసరిగా అందిపుచ్చుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సులువుగా పెన్షన్ అందేలా సాంకేతికతను ఉపయోగించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా, ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెన్షన్లు అందించడం ప్రభుత్వ సామాజిక బాధ్యత అని మంత్రి పునరుద్ఘాటించారు. ప్రతి నెలా వెయ్యి కోట్ల రూపాయల పెన్షన్‌ను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

"నిజమైన లబ్ధిదారులకు పెన్షన్ చేరే విధంగా అధికారులు కఠిన నిబంధనలు అమలు చేయాలి," అని సీతక్క స్పష్టం చేశారు. అనర్హులు పెన్షన్ తీసుకుంటే నిజమైన పేదవారికి అన్యాయం చేసినట్లు అవుతుందని హెచ్చరించారు. సాంకేతిక కారణాలతో పెన్షన్ పంపిణీ ఆలస్యమైతే, ముందే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడమేకాకుండా, ఇందిరా మహిళా క్యాంటీన్లు, ప్రమాద భీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి తెలిపారు. 15 సంవత్సరాల వయస్సు నుంచే మహిళలను మహిళా సంఘాలలో సభ్యులుగా చేర్చుకోవడానికి అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. "మహిళ ఆర్థికంగా ఎదిగితే కుటుంబం బాగుపడుతుంది," అని ఆమె అన్నారు.

ఆర్టీసీలో 200 కోట్ల మహిళా ప్రయాణాలు జరిగాయంటే మహిళలకు 'ఫ్రీ బస్సు' పథకం ఎంతగా ఉపయోగపడుతుందో అర్థమవుతుందని మంత్రి సీతక్క అన్నారు. "మహిళలు ఫ్రీ బస్సు ఎక్కడమే కాదు... మహిళలను బస్సు ఓనర్లను చేసింది మా ప్రభుత్వం," అని వ్యాఖ్యానించారు.పేదరికం తగ్గించకపోతే సమాజంలో అంతరాలు పెరుగుతాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. "పిల్లలు వదిలేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షనే చేయూత... అదే వారి ధైర్యం," అంటూ వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు.

# అగ్రవర్ణాలను కూర్చోబెట్టి మాట్లాడాం.. కాంగ్రెస్ ఉంటేనే అన్నీ ఉంటాయి

- భారత్ జోడో యాత్రలో ప్రజల కోరికలను రాహుల్ తెలుసుకున్నారు
- తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ కులగణనపై హామీఇచ్చారు
- దేశానికి ఒక దిశను చూపించే విధంగా కులగణన చేపట్టాం
- దాదాపు వందేళ్ల తర్వాత కులగణన ప్రక్రియ చేపట్టడం జరిగింది
- అగ్రవర్ణాలను కూర్చోబెట్టి మాట్లాడాం.. అన్ని విషయాలు అర్థమయ్యేలా చెప్పాం
- కాంగ్రెస్ ఉంటేనే అన్నీ ఉంటాయి : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జూలై 24(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో చేపట్టిన కులగణన ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, విజయవంతంగా జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సర్వేను 'రేర్ మోడల్' గా పేర్కొనవచ్చని, దీనిపై సోనియాగాంధీ తనకు అభినందనలు తెలుపుతూ లేఖ రాయడం తన జీవితంలో ఒక గొప్ప అచీవ్‌మెంట్ గా భావిస్తున్నానని అన్నారు.

"సోనియా గాంధీ రాసిన లేఖ నాకు లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డు లాంటిది. అది నోబెల్, ఆస్కార్ అవార్డు లాంటిది," అని రేవంత్ రెడ్డి భావోద్వేగంగా అన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన రాష్ట్రంలో, రాహుల్ గాంధీ చెప్పిన హామీని అమలు చేసి చూపించామని, "రాహుల్ మనసులో ఉన్నది చేసి చూపించాను" అని ఆయన ప్రకటించారు. తెలంగాణలో చేపట్టిన కులగణన పూర్తిగా పారదర్శకంగా జరిగిందని, ప్రతి ఒక్కరూ తమ వివరాలను సెల్ఫ్ డిక్లరేషన్ చేశారని సీఎం వివరించారు.

తెలంగాణలో చేసిన సర్వే ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో బిల్లు చేసి గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని రేవంత్ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉపాధిలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఈ బిల్లును రూపొందించినట్లు చెప్పారు. అయితే, "మూడు నెలలుగా రాష్ట్రపతి ఆమోదం చేయలేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీల రిజర్వేషన్లు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ మరియు మల్లికార్జున ఖర్గేలకు విజ్ఞప్తి చేస్తూ, పార్లమెంట్‌లో బిల్లుల ఆమోదం కోసం పోరాడాలని కోరారు. అవసరమైతే జంతర్ మంతర్‌లో ధర్నా చేస్తామని కూడా తెలిపారు.



"నేను ముందు నుంచి కాంగ్రెస్ లో లేను, నీకు సీఎం కుర్చీ దొరికిందని కొందరు మిత్రులు అంటుంటారు. కానీ నేను కాంగ్రెస్ లోకి తరువాత వచ్చినా రాహుల్ గాంధీ ఆత్మతో కలిసిపోయాను, మమేకం అయ్యాను. రాహుల్ గాంధీ గుండె ఏమి కోరుకుంటుంది అదే నేను చేశాను" అని రేవంత్ రెడ్డి అన్నారు. సామాజిక న్యాయం, కులగణన ఘనత రాహుల్ గాంధీదేనని ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ కోరిక మేరకే దీన్ని చేసి చూపించామని తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీని సామాజిక న్యాయ దినంగా అభివర్ణించారు. కాంగ్రెస్ తోనే ఏదైనా సాధ్యమని ఆయన నొక్కి చెప్పారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. "మోడీ పుట్టుకతో బీసీ కాదు. ముఖ్యమంత్రి అయ్యాక బీసీగా కన్వర్ట్ అయ్యారు" అని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ కులగణన నినాదంతోనే మోడీ ప్రభుత్వం కులగణన లెక్కలకు ముందుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.



## ఇందిరమ్మ ఇండ్లకు రోజుకో నిబంధన!

**మొదటిపేజీ తరువాయి**

స్పష్టంచేస్తున్నారు. మంజూరు పత్రాలు ఇచ్చినప్పుడు అవేవీ పట్టించుకోకుండా నిర్మాణాలు ప్రారంభించాలని చెప్పిన అధికారులు, ఇప్పుడు నిర్మాణాలు మొదలుపెట్టిన ఇండ్లనూ రద్దుచేస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 20 వేల ఇండ్లను రద్దుచేశారు.ఇంటిని కూల్చుకొని నిర్మాణం మొదలుపెట్టగానే నిబంధనలకు అనుగుణంగా లేదని చెప్తుండటంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

**నిర్మాణం మొదలుపెట్టాక రద్దు చేశారు!**

రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్ మున్సిపాలిటీ 12వ వార్డులో వినాయకరావు అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేసి ఆయనకున్న 56 గజాల్లో ఇల్లు నిర్మాణానికి అనుమతించారు. దీంతో ఆయన తన పెంకుటిల్లును కూల్చుకొని అక్కడే ఇంటి నిర్మాణం చేపట్టారు. నిబంధనల ప్రకారం రెండు గదులు, వంటగది, ఒక టాయిలెట్ నిర్మించే విధంగా ప్లానింగ్ చేసుకొని పునాదుల వరకు నిర్మించారు. ఫొటో తీసుకొని మొదటి విడత బిల్లుని లబ్ధిదారుడి ఖాతాలో జమచేయాల్సిన అధికారులు, అది చేయకుండా ఇంటి బిల్టప్ ఏరియా పిల్లర్ టు పిల్లర్ 600 ఎస్‌ఎఫ్‌టీ లేదని పేర్కొంటూ బిల్లు చెల్లించేందుకు నిరాకరించారు. దాదాపు నెలరోజులుగా లబ్ధిదారుడు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌ను కలిసి తన బాధ చెప్పుకున్నా ఫలితం లేకుండా పోయింది.

అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన తరువాతే తాను నిర్మాణం మొదలుపెట్టానని, ఇప్పుడేమో నిబంధనలకు అనుగుణంగా లేదని చెప్తున్నారని సదరు లబ్ధిదారుడు వాపోతున్నారు. కనీసం తనకు ఇచ్చిన మంజూరు పత్రాన్ని రద్దు చేస్తున్నట్టు లిఖితపూర్వకంగా తెలిపితే తాను న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని వినాయక్‌రావు చెప్తున్నారు. కాగా, అధికారులు బిల్లు చెల్లించకపోవడమే కాకుండా ఏదీ తేల్చకుండా నాన్చుతున్నారు. ఉన్న ఇంటిని కూలగొట్టుకొని తాను అద్దె ఇంట్లో ఉంటున్నానని, తనకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తనకున్న 56 గజాల్లో సెట్‌బ్యాక్స్ వదలకుండా ఇల్లు నిర్మిస్తే, సుమారు 500 చదరపు అడుగుల వరకు నిర్మాణం చేసుకునే అవకాశం ఉన్నది. సదరు లబ్ధిదారుడు మూడువైపులా ఒక్కో అడుగు చొప్పున సెట్‌బ్యాక్ వదిలి నిర్మించడంతో బిల్డప్ ఏరియా తగ్గిపోయింది. నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా లేకుంటే పై అంతస్తు నిర్మించుకునేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు చెప్తున్నాడు. ఇటువంటి ఘటనలు రాష్ట్రంలో కోకొల్లలుగా ఉన్నాయి.

**ఇప్పటికే 20 వేలకుపైగా ఇండ్ల రద్దు**

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మూడు లక్షల ఇండ్లను మంజూరు చేయగా, అందులో దాదాపు లక్షన్నర మంది లబ్ధిదారులు నిర్మాణం చేపట్టారు. కొందరికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత నిధులను కూడా విడుదలచేసింది. ఇలా ఇప్పటివరకు లబ్ధిదారుల ఖాతాల్లో సుమారు రూ.120 కోట్ల వరకు జమయ్యాయి. కాగా, నిర్మాణాలు చేపట్టినవాటిలో దాదాపు 20 వేలకుపైగా ఇండ్లను నిబంధనలకు అనుగుణంగా లేవంటూ రద్దుచేశారు. దీంతో ఉన్న ఇండ్లను కూల్చుకొని కొత్త ఇంటి నిర్మాణం చేపట్టిన లబ్ధిదారుల బాధ వర్ణనాతీతంగా మారింది. కేంద్ర ప్రభుత్వ పీఎంఏవై పథకంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అనుసంధానం చేసుకొని ఇండ్లను మంజూరు చేయాల్సి ఉండగా, అధికారులు ఆదరాబాదరాగా మంజూరు పత్రాలు ఇచ్చి తీరా నిర్మాణాలు మొదలుపెట్టాక చేతులెత్తేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వతీరు కుడి చేత్తో ఇచ్చి ఎడమచేత్తో లాక్కున్న చందంగా ఉన్నదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**కార్పెట్ ఏరియా కనీసం 30 చదరపు మీటర్లు ఉంటే చాలు**

పీఎంఏవై నిబంధనల ప్రకారం కార్పెట్ ఏరియా (గోడలు, బాల్కనీలు మినహా లివింగ్ ఏరియా) కనీసం 3045 చదరపు మీటర్ల వరకు ఉండాలి. దీని ప్రకారం 322 చదరపు అడుగుల నుంచి 484 చదరపు అడుగల వరకు నిర్మించుకునే వెసులుబాటు ఉన్నది. స్థలం తక్కువుంటే పైఅంతస్తులో ఒక గది నిర్మించుకునే అవకాశం ఉన్నది. పైఅంతస్తు నిర్మించుకోరాదనే నిబంధన ఎక్కడా లేదు. అయినా అధికారులు మొండికేస్తుండటంతో లబ్ధిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. 650 చదరపు అడుగల వరకు నిర్మించుకునేందుకు వెసులుబాటు కల్పించింది. స్థలం తక్కువగా ఉన్నవారు పైఅంతస్తు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవచ్చు. అధికారులు ప్రభుత్వంతో చర్చించకుండా, కేంద్ర నిబంధనలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ఇండ్లను రద్దుచేస్తుండటం విమర్శలకు తావిస్తున్నది.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి ..!

**తాజా మాజీ కౌన్సిలర్ మల్లారెడ్డి**

**దుబ్బాకసిద్దిపేటపవర్, జూలై 24: ప్రతినిధి**

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి అని దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ 3వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మట్టా మల్లారెడ్డి అన్నారు. గురువారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు ఆదేశాల మేరకు వార్డుకు చెందిన కంకణాల మంగకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ అని తెలిపారు. నీకు కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షుడు సత్తు మహేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల నరేష్, శక్తి కేంద్రా ఇంచార్జ్ కాపుర బోయిన శ్రీ రాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ కోడూరు శివ, చుక్క దేవయ్య, చెరుకు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం


**దుబ్బాక సిద్దిపేట పవర్, జూలై 24: న్యూస్ ప్రతినిధి**

ఇటీవల పాము కాటుతో మృతి చెందిన చెల్లాపూర్ వార్డు చెందిన కంకణాల రవి కుటుంబాన్ని గురువారం మూడో వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మట్టా మల్లారెడ్డి పరామర్శించి రూ. 3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు సత్తు మహేందర్ రెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల నరేష్, శక్తి కేంద్ర ఇంచార్జ్ కాపరబోయిన సి రాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ కోడూరు శివ, చుక్క దేవయ్య, చెరుకు రాకేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్–బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు మళ్లీ బయటపడ్డాయి.!

**రాజకీయాలకు ప్రజాస్వామ్యం బలవుతోంది!**

**హైదరాబాద్ జూలై 24(సిద్దిపేట పవర్):**



బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రకటన విడుదల చేశారు. ఇందులో ఆమె అనేక అంశాలపై తనదైన శైలిలో వివరించారు. తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ - కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయటపడిందన్నారు. రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే 'హైడ్ అండ్ సీక్' రాజకీయ నాటకం కొనసాగుతోందని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫోన్ ట్యాపింగ్, వ్యక్తిగత నిఘా, గోప్యత ఉల్లంఘనలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపణలు చేశారన్నారు. తనతో పాటు తన కుటుంబం ఫోన్లు ట్యాపింగ్ కు పాల్పడ్డారని మాట్లాడారని.. కానీ, ఇప్పుడు ఆయన అవన్నీ మరిచినట్టుగా, ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా అనే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.

అలాంటప్పుడు గతంలో రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీతో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని అన్నారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ప్యాకేజీ బేరాలు కుదిరాయనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ - బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ముందు కేవలం మాటల యుద్ధం చేసుకుంటూ కుమ్ములాటలు చేసుకుంటూ, చీకట్లో ప్యాకేజీలు కుదుర్చుకుంటున్న విషయం మరోసారి స్పష్టమైందన్నారు.

ఇక కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంపై ఇప్పటికే కేంద్ర వ్యవస్థలు సంచలన విషయాలను బయటపెట్టాయన్నారు. ఈ విషయంలో నాడు పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని, సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసి.. అధికారంలోకి వచ్చాక అదే బీఆర్ఎస్ పార్టీకి రక్షణ కవచంగా మారారన్నారు. రూ. 38,000 కోట్లతో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ. 1.2 లక్షల కోట్లకు పెంచిన సంగతి తెలిసిందేనని.. వేల కోట్లు వృథా చేసినట్లు కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (CAG) నివేదికలు స్పష్టంగా పేర్కొన్నాయి.

ఈ ప్రాజెక్టులో టెండర్ల మంజూరు, పునర్నిర్మాణ ఖర్చులు, నిర్మాణ వైఫల్యాలపై సంపూర్ణ విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అడుగైనా ముందుకు వేయకుండా, ఈ కేసును నీరుగార్చే కుట్రలకే పాల్పడుతోందన్నారు. గత 19 నెలలుగా కాళేశ్వరం అవినీతి దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తూ.. అసలు దోషులను అరెస్ట్ చేయకుండా విమర్శలకే పరిమితమైందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో సీబీఐ విచారణకు కోరి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మాత్రమే కాదు.. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగు చూసిన డ్రగ్స్ కేసులు, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, ఫార్ములా ఈ రేసింగ్ కేసులో నిధుల మళ్లింపు, ల్యాండ్ స్కాంలు, ఉద్యోగ నియామకాలలో చోటుచేసుకున్న అవకతవకలు.. ఈ కేసులన్నింటిపై విచారణ చేపడతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అసలు దోషులను పట్టుకున్న పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ కుటుంబంతో కుమ్మక్కై అవినీతికి కవచంగా మారిందని తెలిపారు.

## ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి టిఫిటిఫ్

**దుబ్బాకసిద్దిపేటపవర్, న్యూస్‌జూలై24: ప్రతినిధి**

ఉద్యోగ ,ఉపాధ్యాయుల, విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (టిఫిటిఫ్ ) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మొదటి దశ పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం సిద్దిపేట రూరల్ మండలం తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి .తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారీ 2 సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ ,ఉపాధ్యాయుల విద్యారంగా సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చేస్తుందన్నారు , పిఆర్సి నివేదికను వెలువరించి జూలై 2023 నుండి వెంటనే పిఆర్సి ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 5571 PS హెచ్‌ఎం పోస్టులు ప్రకటించాలి, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలి, జీవో నెంబర్ 25 ను సవరించాలని తెలిపారు. ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే 5 మంది టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలని , పెండింగ్లో ఉన్న 5 డి ఏ లలో కనీసం 2 ఇవ్వాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు ,పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని అన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని , బేసిక్ పే ప్రకటించాలి, మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని, కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమినరేషన్స్ ఇవ్వాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘా ల పోరాట కమిటీ నాయకులు ఎండి అజీజ్, డి. మల్లయ్య, శ్రీనివాస్ గౌడ్ , జె. విష్ణువర్ధన్, శ్రీనివాస్, రాజు, సిఎచ్. టీ. శ్రీనివాస్, నరసింహారెడ్డి,ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



## మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి..!

- డీసిపీ మధుకర్ స్వామి
- శిబిరం ఏర్పాట్ల పనులను పరిశీలించారు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 24: ప్రతినిధి**

ఈనెల 26 శనివారం రోజున దుబ్బాక పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య భవన్ లో ఏర్పాటు చేసే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్, మల్కాజ్గిరి డీసిపి మధుకర్ స్వామి తెలిపారు.గురువారం వైద్య శిబిర ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు.అఖిల్ రాజ్ ఫౌండేషన్, దుబ్బాక పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఇట్టి మెగా వైద్య శిబిరానికి కిమ్స్ ఆస్పత్రి, ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రిలో వారి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి వైద్య శిబిరంలో ముఖ్యంగా క్యాన్సర్, చిన్నపిల్లల నిపుణులు,కంటి, దంత,ఆర్థోఫిట్,న్యూరో, మహిళలకు సంబంధించిన కార్పొరేట్ వైద్యులతో పాటు 26 మంది వైద్యులు పాల్గొంటారన్నారు. ఇట్టి మెగా వైద్య శిబిరానికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రముఖ వ్యాపార వేత్త చింతరాజు,నల్ల శ్రీనివాస్, కూర వేణుగోపాల్,వెనిశెట్టి సుభాష్,పడకంటి రాజు,కూర ప్రభాకర్,దుబ్బాక మెడికల్ అసోసియేషన్ యూనియన్ నాయకులు వద్దకొండ శ్రీధర్,బింగి ప్రభాకర్,సమీర్,భూపాల్ అవదూత జగదీశ్,తో పాటు అఖిల రాజు పౌండేషన్ సభ్యులు ఇనుప రవి, కిసారి స్వామి,తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కాలేజ్ హాస్టల్‌కు సొంత భవనాన్ని నిర్మించాలి..

**టీజీపీ రాష్ట్ర కార్యదర్శి చరణ్ తేజ**

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 24: ప్రతినిధి**

దుబ్బాక పట్టణంలోని అద్దె భవనంలో నడుస్తున్న బీసీ కాలేజీ సంక్షేమ వసతి గృహానికి సొంత భవనాన్ని నిర్మించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యదర్శి ఇస్తారిగల్ల చరణ్ తేజ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ... దుబ్బాక పట్టణంలోని బీసీ కాలేజ్ హాస్టల్ ఏర్పాటుచేసి 16 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ అద్దె భవనం అయిన పెంకుటిల్లు నడుస్తుందని అన్నారు. గత రెండు సంవత్సరాలు నుండి అట్టి పెంకుటిల్లు అద్దె ఇవ్వకపోవడం, విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం దారుణం అన్నారు. ఇట్టి కాలేజీ హాస్టల్ లో 35 మంది విద్యార్థులు ఉంటున్నారని తెలిపారు. అట్టి విద్యార్థులు అరకుర వసతులతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా హాస్టల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావులు పట్టించుకుని విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, హాస్టల్ కు సొంత భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవీబీ నాయకులు సాయి, ప్రశాంత్, మధు, స్వామి, రమేష్, హర్షిత్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో సత్తచాటుదాం

- తెలంగాణ గడ్డమీద గులాబి జెండా రెప రెప లాడాలి
- అమలుకాని హామీలతో ప్రజలు ఆగం



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ అభివృద్ధి ఖతమైందని, తెలంగాణను బతుకుల గతుకుల తెలంగాణగా మార్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అని కొండపోచమ్మ మాజీ డైరెక్టర్,మండల బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు పనుల్ కుండా, అభివృద్ధి లేక అల్లాడుతున్నారన్నారు. 30 పైసల అభివృద్ధి చేసి.. 70 పైసల అభివృద్ధి ఎగ్గొట్టిన మహోన్నత వ్యక్తి సీఎం రేవంత్రెడ్డి అంటూ విమర్శించారు. కేవలం 18 నెలల్లోనే మాటలే తప్ప అభివృద్ధి ఏ మాత్రం మార్పు లేదు అని సీన్ రివర్స్ అయ్యిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్లు రావడం లేదని, 20 నెలల్లో కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వక పోగా, రెండు లక్షల పింఛన్లు ఆయా కారణాలతో కట్ చేశారన్నారు. 20 నెలల్లో రెండు నెలల పింఛన్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా గ్రామాల్లో చెత్తబండ్లకు తాళాలు వేశారని, చెత్త ఎత్తే పరిస్థితి ఎక్కడా లేదన్నారు. నాలుగు విడతల్లో రెండు విడతల రైతుబంధు ఎగ్గొట్టారని, గతంలో కరోనా వచ్చినా ఎమ్మెల్యేలు, ఉద్యోగాల జీతాలు ఆగాయి కానీ రైతు బంధు ఆగలేదన్నారు. ప్రస్తుతం రెండు రైతు బంధులు ఎగ్గొట్టారని, నాడు కేసీఆర్ నాట్లకు రైతుబందు ఇస్తే రేవంత్ ఓట్లకు ఇస్తున్నాడన్నారు. జిల్లాలోని 26 మండలాల్లో మెజారిటీ స్థాయిలో గెలవాల్సిన అవసరం ఉందనీ, అందరూ కలిసి ఒక కుటుంబంగా పని చేయాలన్నారు. ఆత్మ విశ్వాసం ఉండాలి కానీ ,అతి విశ్వాసం ఉండకూడదని తెలిపారు,తెలంగాణ ఎట్లుండె తెలంగాణ, ఎట్లయ్యిందో అనేది ప్రజలకు బాగా అర్థం అయ్యేటట్టు ప్రజలకు చెప్పవలసిన బాధ్యత మనపై ఉందన్నారు ,గ్రామాల్లో కనీసం చెత్త ఎత్తెటోళ్లు లేరు, బుగ్గలు వేసేవాళ్లు లేరు, మంచి నీళ్ల పైపు పగిలిపోతే అతుకపెట్టేవాడు లేడన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వలేదని, కాని రకరకాల కారణాలు చెప్పి 2లక్షల పింఛన్లు కాట్ చేశాడని తెలిపారు. యూరియా కోసం పాస్ పుస్తకాలు, చెప్పులు లైన్లో పెట్టాల్సిన దుస్థితి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం పునరావృతం చేసిందన్నారు. ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో పది ఎకరాలు కొనొచ్చని నాడు చంద్రబాబు అన్నాడని.. కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణలో ఎకరం అమ్మితే, ఆంధ్రాలో పది ఎకరాలు కొనే పరిస్థితి వచ్చిందన్నారు. కానీ ఇప్పుడు రేవంత్ సీఎం అయ్యాక సీన్ మళ్లా రివర్స్ అయ్యిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 499 గ్రామ పంచాయితీలో దాదాపు 400 లకు పైగా సర్పంచ్ లు గెలుపే లక్ష్యంగా ప్రతి బి అర్ ఎస్ పార్టీ నాయకుడు కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు, మండలలో ఉన్న అన్ని గ్రామాల్లో ఎంపిటిసి లను ,సర్పంచ్ లను గెలిపించుకునే బాధ్యత మన బి అర్ ఎస్ పార్టీ పార్టీ నాయకుడిపై ఉందన్నారు.

# మాదకద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**ఎస్సై కీర్తి రాజు**

**దుబ్బాక సిద్దిపేట పవర్ జూలై 24 ప్రతినిధి**

ప్రస్తుత సమాజంలో నేటి యువత డ్రగ్స్, గంజాయి, కొకైన్ వంటి మాదకద్రవ్యాలకు బానిసలై, వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలాంటి మాదకద్రవ్యాలను ఎవరైనా విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని దుబ్బాక ఎస్సై కీర్తిరాజు హెచ్చరించారు.గురువారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు దుబ్బాక మండలంలోని హప్సిపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లోని పలు కిరణ షాపుల్లో, పాను డబ్బాలో మరియు అనుమానిత ప్రదేశాల్లో దుబ్బాక పోలీసులు, డాగ్ స్క్వాడ్ తో ముమ్మర తనిఖీలు చేపట్టి యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కీర్తిరాజు మాట్లాడుతూ.... నేడు ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి, వారి జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోతుండడంతో, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఇంటిలో యువతి, యువకుల జీవనశైలిని వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా గమనిస్తుండాలన్నారు. ఎక్కడైనా గుట్కా, గంజాయి వంటి మాదకద్రవ్యాలను విక్రయిస్తున్న సమాచారం ఉంటే, తప్పనిసరిగా స్థానిక పోలీసులకు అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కొంతమంది పాఠశాల విద్యార్థులు కూడా మత్తు పదార్థాలతో కూడిన సిగరెట్లు కాల్చడం నేడు సమాజంలో పెచ్చుమీరుతున్న మాదకద్రవ్యాల వినియోగానికి తార్కానమని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నేడు చేర్యాల డివిజన్ ఏర్పాటు కోసం బంద్

**జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ_**

**సిద్దిపేట పవర్:**

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నేడు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే బందును విజయవంతం చేయాలని కోరుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గర్జకుంట క్రాస్ నుంచి ముస్త్యాల గ్రామ శివారు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బందుకు వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించి బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, జేఏసీ ప్రతినిధులు అందే అశోక్, అందే బీరయ్య, బుట్టి సత్యనారాయణ, కరెడ్ల రఘుపతి రెడ్డి, పోలోజు వెంకటాద్రి, ఎక్కలదేవి సుధాకర్, జంగిలి యాదగిరి, రామగల్ల నరేష్, కత్తుల భాస్కర్ రెడ్డి, కుడిక్యాల బాల్ మోహన్, వలబోజు నరసింహాచారి, కర్రె నర్సిరెడ్డి, పుల్ల ఆంజనేయులు, గడిపే రవి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




# నంగునూరు మండలం లో కలెక్టర్ సుడిగాలి పర్యటన





- మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలించారు
- అంటూ వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు
- మండల కేంద్రం లో పాఠశాలలను, తహసిల్దార్ కార్యాలయాన్ని, పశువైద్య కేంద్రాన్ని పరిశీలించారు

**నంగునూరు జూలై 24(సిద్దిపేట పవర్)**

మండల కేంద్రంలోనీ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓపి, అడ్మిషన్ రిజిస్టర్లు వెరిఫై చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. డ్యూటీ డాక్టర్ రిజిస్టర్ లో సంతకం చేసి ఆసుపత్రిలో లేనందున అసహనం వ్యక్తం చేసి రిజిస్టర్ లో కంప్లైంట్ రాయగా కలెక్టర్ సమాచారం తెలీగానే వెంటనే విచ్చేసిన డాక్టర్ నీ డ్యూటీ సమయం లో ఆసుపత్రి వదిలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డాక్టర్ మరియు నర్సులు సిబ్బంది డిప్యూటేషన్ లేదా అత్యవసర విధులలో వెళితే ఆర్డర్ కాపీనీ ఆసుపత్రి లో తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు. డైట్ ఛార్జస్ ఏ విధంగా ఇస్తున్నారనీ ఆరా తీశారు. ఆయుష్ రూమ్ లకు తాళం వేసినందున అసహనం వ్యక్తం చేశారు. ఆయుష్ డాక్టర్ రెగ్యులర్ గా రావాలని రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ కి ఫోన్ ద్వారా తెలిపారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని కాలం చెల్లిన వాహనాలు వెంటనే తీసేయాలని సిబ్బందికి తెలిపారు. తహసిల్దార్, ఎంపీడీవో లు తరుచు ఆసుపత్రి నీ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు 50 మంజూరుకు 39 గ్రౌండింగ్ అయ్యాయనీ అధికారులు కలెక్టర్ కి తెలిపారు. మిగతా ఇల్లు సైతం తప్పనిసరిగా గ్రౌండింగ్ అయ్యేలా పని చెయ్యాలని ఆదేశించారు. ఇందిరమ్మ లబ్ధిదారులైన జెట్టి చైతన్య ఇంటిని పరిశీలించి వేగంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే అంతే వేగంగా మీ అకౌంట్ లో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు అక్కనపల్లి గ్రామంలో 13 మంది లబ్ధిదారులకు 3 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని లబ్ధిదారుడైన కడవేర్గు ఉప్పలయ్య ఇంటి నిర్మాణం నీ పరిశీలించి బేస్మెంట్ డబ్బులు అకౌంట్ లో వచ్చాయని మిగత నిర్మాణం సైతం పూర్తిచేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత మోయతూమ్మెద వాగులో ఇసుక సేకరణ కేంద్రం ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిన్నటి నుండి కురిసిన వానలకు నీరు వచ్చాయని రోజు స్లిప్ ప్రకారమే ట్రాక్టర్ ల ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక పంపిణీ చేస్తున్నామని తహసిల్దార్ కలెక్టర్ కి తెలిపారు. అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారికి తప్ప అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అక్కనపల్లి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు విధిగా నిర్వహించాలని అంటు వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ కీ తెలిపారు. అక్కన్నపల్లి గ్రామంలో ప్రతి ఏడు చెరువు నిండి ఇళ్లలోకి నీరు చేరుతున్న ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చెరువు నుండి నీరు వచ్చే కాలువలో చెత్త చెదారం చేరడం, బఫర్ జోన్ సర్వే చేయించాలని ప్రస్తుతానికి కాలువలో పూడిక తీత చెయ్యాలనీ ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కు మంజూరు చేద్దాం అని తహసిల్దార్ ఎంపీడీవో నీ ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు వచ్చి రికార్డ్ ప్రకారం సర్వే నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోనీ ప్రాథమిక పశు వైద్య కేంద్రం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలోపరిశీలించి మండలంలో పశువులకు ఎన్ని పశువులు ఉన్నాయో తరచుగా టీకాలు అందిస్తున్నారా పలు విషయాలు ఆరా తీశారు. కేంద్రంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోనీ హెల్త్ సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏఎన్ఎం మాట్లాడుతూ పాపులేషన్ ఎంత ప్రెగ్నెన్సీ మహిళలు, గ్రామాల్లో టీవీ షుగర్ పేషెంట్ అందిస్తున్న వైద్యం గూర్చి అరా తీశారు. ఆశాలతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి వ్యాధుల కైనా ప్రభుత్వ ఆసుపత్రులకు వేల్లి వైద్యం చేసుకునేలా మోటివేట్ చేయాలని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని ఆశాలకు తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. మధ్యాహ్న భోజనం ను పరిశీలించి మెనూ పాటించకుండా ఉన్నందున అసహనం వ్యక్తం చేశారు. డైలీ మెనూ తప్పని సరిగా పాటించాలని ఈరోజు పాటించలేదని విజిటర్ రిజిస్టర్ లో కంప్లైంట్ రాసి డిఈఓ కీ పంపించాలని ఎంపిడిఓ కీ తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్, మధ్యాహ్నం భోజనం రిజిస్టర్ చేసి వెరిఫై చేశారు. పాఠశాల ప్రాంగణంలో ప్రహరీ గోడ లేనందున పలువురు మైదానం లో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని ప్రిన్సిపల్ తెలపగా వారిని వెంటనే పాఠశాల ప్రాంగణం నుండి తీయించాలని పెడితే ఫైన్ విధించాలని తాసిల్దార్ నీ ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. ఆలుగడ్డ కూర, భాగార అన్నం వండినట్లు సిబ్బంది తెలిపారు. ఆవరణ మొత్తం కలియ తిరిగి కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు సెషన్ లా వారిగా కంప్యూటర్ బేసిక్స్ నేర్పించాలన్నారు. పదవ తరగతి గదిలలో కి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడుతూ... సబ్జెక్ట్ ఏదైనా గాని కాన్సెప్ట్ అర్థం చేసుకోవాలని తెలిపారు. బాగా చదువుకోవాలని సూచించారు. బయాలజీ తరగతి లో శ్వాస క్రియా సంబంధించిన అంశం గూర్చి విద్యార్థులకు బోధించారు. రోజు యోగ లో శ్వాస మీద ధ్యాస పెడితే నిత్య జీవితంలో ఆరోగ్యంగా ఉంటారని జ్ఞాపక శక్తి బాగా పెరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి చట్టంలో వచ్చిన దరఖాస్తులను ఎన్ని, ఎన్ని పరిష్కరించారు. అనే విషయాలను ఆరా తీశారు. ఆన్లైన్ చేసిన ప్రతి దరఖాస్తు పరిష్కరించేది వేగంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ని ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ సరిత ఎంపీడీవో లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.






# రామక్కపేట బిజెపి బూత్ కమిటీల ఎన్నిక

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 24: ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ దుబ్బాక మండలం రామక్కపేట గ్రామ బూత్ కమిటీలను మండల ప్రధాన కార్యదర్శి కమ్మరి నవీన్ ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 15వ బూత్ కు అధ్యక్షుడిగా కొండ వెంకటేశం, ఉపాధ్యక్షులుగా కొట్టే నారాయణ, బొడ్డు ఎల్లం, గొడుగు వేణు, దొంతగౌని అవినాష్, ప్రధాన కార్యదర్శిగా రంగు రామ్ తేజ్, కార్యదర్శులుగా చింతల పెద్ద ఉప్పలయ్య, నరేష్, వెంకటేష్, రాకేష్ లు ఎన్నికయ్యారు.

**16 వ బూత్ కమిటీ..**

అధ్యక్షులుగా సంగెపు బాలయ్య, ఉపాధ్యక్షులుగా మిద్దె మురళి, శెట్టి రాజు, పరశురాములు, మణికంఠ ప్రధాన కార్యదర్శిగా పొన్నాల వేణు, కార్యదర్శులుగా నరేష్, సంగమేశ్వర్, నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ కి చిత్తశుద్ధి లేదు..

- బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాడుతాం..
- ఢిల్లీలో జరిగిన 42 శాతం రిజర్వేషన్ల సమీక్ష సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ.

**సిద్దిపేట పవర్:**



బీసీ రిజర్వేషన్లపై బీజేపీ కి చిత్తశుద్ధి లేదని, అసెంబ్లి లో బీసీ బిల్లుకు మద్దతు తెలిపి ఇప్పుడు కాదంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. గురువారం ఢిల్లీ లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా భవన్ లో జరిగిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై సమీక్ష సమావేశంలో ఆయన పంజాబ్ పీసీసీ అధ్యక్షులు అమరేందర్ సింగ్ రాజ వార సింగ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు రాహుల్ నేతృత్వంలో పోరాడుతామన్నారు.



# బిజేపీతోనే గ్రామస్వారాజ్యం సాకారం

**బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరిశంకర్ ముదిరాజ్.**

**సిద్దిపేట పవర్:**

బిజెపితోనే గ్రామ స్వరా జ్యం సాకారమవుతుందని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు అన్నాసరం సురేష్ గౌడ్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల సమా వేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామం స్వయం పాలనతో స్వయం సమృద్ధి సాధిస్తేనే అసలైన స్వరాజ్యం సాకారమవుతుందని జాతిపిత మహాత్మా గాంధీ నమ్మారని, పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మ అని అభివర్ణించారు. రాష్ట్రంలోని గ్రామాల్లో గాంధీ ఆశయా లకు పూర్తి భిన్నమైన పరిస్థితి ఉందని, స్వయం పాలనకు తూట్లు పొడిచారన్నారు. గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నీరుగారుస్తోందన్నారు. గ్రామాభివృద్ధి విషయంలో బీఆర్ ఎస్ వైఖరి కాంగ్రెస్కు భిన్నంగా ఏమీ లేదన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేలా ప్రయత్నించిందన్నారు. 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా ఉపయోగించ లేద న్నారు. ప్రధాని మోదీ గ్రామాభివృద్దే దేశాభివృద్ధి అని నమ్మి గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేందుకు అనేక చర్యలు చేప ట్టారన్నారు. కేంద్రంలో మన పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామాలకే ఇచ్చే ఏర్పాటు చేశారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు. గ్రామ పంచాయతీతో పాటు మండల, జిల్లా పంచాయతీలకు కూడా నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేశారన్నారు. మోదీ సంకల్పం సాకారం కావాలన్నా.. అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలని, చిత్తశుద్ధితో పనిచేయగలగాలన్నారు. బిజెపి బలపర్చిన అభ్యర్థులను గెలిపించి, గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు అన్నాసరం సురేష్ గౌడ్, ప్రభారి జిల్లెళ్ళ రమేష్ గౌడ్, కన్వీనర్ రాజు, తుంగ కనకయ్య, మోతుకు నరేష్, త్రిలోచన్ రెడ్డి, కమ్మ శ్రీను ,యదామల్లు , సురేష్ వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిహెచ్. ధనరాజ్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** ములుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సుడిగాలి పర్యటనలో భాగంగా, నూతన జిల్లా వైద్యాధికారి డాక్టర్. సిహెచ్. ధనరాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదేవిధంగా సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు వేడి వేడి ఆహార పదార్థాలు తినాలని, బజారులో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి ఆహార పదార్థాలను తినకూడదని, వేడి చేసిన నీళ్లు తాగాలని హాస్పిటల్లో ఎప్పటికప్పుడు మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఓపి సేవలు మెరుగుపరచుకోవాలని సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. అనంతరం వర్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పై అధికారులతో మాట్లాడి అందుబాటులోకి తీసుకువస్తామని (ప్రారంభిస్తామని) తెలిపారు. అనంతరం కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిపోర్ట్స్ అండ్ రికార్డ్స్ లను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని హెచ్చరించారు. అనంతరం కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. వీరి వెంట గజ్వేల్ డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాస్ కే .రవీందర్ రెడ్డి సి.హెచ్.ఓ .డాక్టర్ దీప్తి ఫార్మసిస్ట్ మహేందర్ సూపర్వైజర్ రాజేశ్వరి హెల్త్ అసిస్టెంట్ వెంకట రాములు. వర్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరిత. ఎం .పి. హెచ్. ఈ .ఓ .రవికుమార్ సూపర్వైజర్ శ్రీనివాస్ కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అఖిల. కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీధర్. ఎం. పి. హెచ్ .ఈ. ఓ. రమణ. సూపర్వైజర్ శాంత తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్ లో యూరియా అమ్మితే కఠిన చర్యలు.

- **షోకేస్ నోటీసులు లైసెన్స్ రద్దు**
- **జిల్లా వ్యవసాయ అధికారి జె.స్వరూప రాణి.**

**సిద్దిపేట పవర్:**




జిల్లాలోని ఎరువుల డిలర్లకి యూరియా సరఫరా విషయంలో జాగ్రత్తలు పాటించవలసి ఉంది.ప్రతి ఎరువుల డిలర్లు మండల వ్యవసాయ అధికారి తమ దగ్గర ఉన్న డీలర్లను పర్యవేక్షించాలి అని చెప్పడం జరిగింది ఈపాస్ కి గ్రౌండ్ బ్యాలెన్స్ కి లెక్క అయ్యేలా చూసుకోవాలి ఎక్కడైనా అవకతవకలు గమనించిన వెంటనే షోకేస్ నోటీసులు లైసెన్స్ రద్దు చేయడం తగు కఠిన చర్యలు తీసుకోబడును ప్రతిరోజు యూరియా గ్రౌండ్ బ్యాలెన్స్ రైతులకు తప్పని సరిగా స్టాక్ బోర్డు పై తెలియజేయాలి. ప్రజాపతినిధులకు కూడా చెప్పాలి ఎటువంటి ఆందోళన పరిస్థితులు లేకుండా చూడాలి. 89 77741771 స్టేట్ లెవెల్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయవచ్చు ఎక్కడైనా యూరియా బ్లాక్ మార్కెటింగ్,దాచిపెట్టిన,తేడాలు గమనించిన వెంటనే పైన తెలిపిన స్టేట్ లెవెల్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారిని శ్రీమతి జె .స్వరూప రాణి గారు తెలపడం జరిగింది. జిల్లాలోని రైతుల అందరికి విజ్ఞప్తి వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తల సూచనల మేరకు యూరియా మోతాదులో వాడుకోవాలి మనవి.

## ఘనంగా రాష్ట్ర బీ అర్ యస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు

**బీ అర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**జగదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో రాష్ట్ర బీ అర్ యస్ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు ఆధ్వర్యంలో మెక్కలు నాటి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బీ అర్ యస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. తండ్రి కి తగ్గ తనయుడు రాష్టం మెచ్చిన నాయకుడు నిత్యం తెలంగాణ కోసం శ్రమించే నాయకుడు యువతకు మార్గదర్శి సకల గుణభిరాముడు ప్రజలు మెచ్చిన నాయకులు బంగారు తెలంగాణ సాధకుడు బీ అర్ యస్ వర్కింగ్ ప్రసిడెంట్ తారకరామారావు అని అన్నారు. అయన నిండు నూరేళ్లు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి మనిషి జీవన మనుగడకు ఆధారం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దాచారం కనకయ్య కొంపల్లి మహేష్ పనుగట్ల వంశీ గౌడ్ బత్తిని శ్రీనివాస్ వెంకటేశం గుప్తా మచ్చ బాబు గడ్డం కనకయ్య డప్పు సాయి శ్రీకాంత్ బీ ఆర్ యస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీపై నర్సారెడ్డి పై దుష్ప్రచారం చేస్తే కేసులు తప్పవు

- **దమ్ముంటే... డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి మాట్లాడిన పూర్తి వీడియో వైరల్ చేయండి**
- **సోషల్ మీడియాను నమ్ముకొని ప్రజలను ఇంకెంతకాలం మోసం చేస్తారు**
- **42 శాతం బీసీ రిజర్వేషన్ కు అడ్డుపడుతున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు**
- **కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేకపోతున్న ప్రతిపక్షాలు -సర్దార్ ఖాన్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మాటలను ఎడిట్ చేసి వైరల్ చేయడం సిగ్గుచేటని, దమ్ముంటే ఆయన మాట్లాడిన పూర్తి వీడియోను ప్రజల ముందు ఉంచాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి రాములు గౌడ్, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్ సీనియర్ కాంగ్రెస్ నేతలు నక్క రేగొండ గౌడ్, సమీర్, జహీర్, లక్ష్మారెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, కొండల్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, అజ్జర్, జగ్గయ్య గారి శేఖర్ లతో కలిసి గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నేతలు సోషల్ మీడియాను నమ్ముకొని ప్రజలను మోసగిస్తుండగా, అసెంబ్లీ ఎన్నికల్లో వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పినప్పటికీ సిగ్గు రాలేదని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలపై నర్సారెడ్డి వివరిస్తూ అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుందని ప్రజలకు నచ్చజెప్పి పార్టీకి అండగా నిలవాలని దిశా నిర్దేశం చేయగా, కోడిగుడ్డుపై ఈకలు పీకే విధంగా దానిని తప్పుపడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆ వీడియో వైరల్ చేసినట్లు గుర్తు చేశారు. అయితే వారిని తాము ఇప్పటికే గుర్తించగా, గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా కెసిఆర్, నరేంద్ర మోడీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి ప్రజలను మభ్యపెట్టగా, అదే దారిలో వారి కార్యకర్తలు కూడా నడుస్తున్నట్లు విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రతియేటా లక్ష ఉద్యోగాలు, స్విస్ బ్యాంకు నుండి బ్లాక్ మనీ రప్పిస్తానని, ప్రతి ఒక్కరి ఖాతాలో రూ 15 వేలు జమ చేస్తానని తదితర హామీలు ఇచ్చి ప్రజలను మోసగించినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు విక్రయిస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తుండగా, ఆదాని, అంబానీ లాంటి బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లు మాఫీ చేసినట్లు చెప్పారు. ప్రజలను మోసగించడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ తీసుకున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ తో తమ పునాదులు కదులుతాయనే భయంతో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు ఆరోపించారు. అంతేకాకుండా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకునే ప్రయత్నం చేస్తుండగా, చీకటి ఒప్పందంతో బిఆర్ఎస్ మద్దతు పలుకుతున్నట్లు చెప్పారు. చారిత్రాత్మక నిర్ణయాలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతుండగా, వారు జీర్ణించుకోవడంలేదని, అక్రమాలకు అలవాటు పడిన ప్రతిపక్ష పార్టీల నేతలకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. పదేళ్లపాటు అవినీతి, అక్రమాలతో రాజ్యమేలిన కెసిఆర్ కుటుంబం వేలకోట్ల ప్రజల సొమ్మును పక్కదారి పట్టించగా, ఇంకా రాష్ట్రాన్ని దూచుకునే ప్రయత్నంలోనే అడ్డదారులు తొక్కుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు కర్ణాకర్ రెడ్డి , శీవులు, జహంగీర్, చెప్పాల శేఖర్, జాకీర్,డప్పు గణేష్, ప్రేం, సంగాపూర్ నరేష్ గౌడ్, రమేష్, హాసన్, అరుణ్, సూక్కం సురేష్, కప్పు భాస్కర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు రాష్ట్ర ప్రభుత్వ పిరికిపంద చర్య

- **కేసులు పెట్టినా, దాడులు చేసినా విద్యారంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వెనకడుగువేయం**
- **భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూలై 24**

యు ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం యుఎస్ఎఫ్ఐ ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే 23 జిల్లాలో యుఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని ముందస్తుగా అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అలాగే సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన తెలంగాణ రాష్ట్రం నాయకత్వం పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కళ్ళకు గంతలు కట్టుకొని గురువారం నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ ,డిఇఓ ,పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తక్షణమే సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఇతర విద్యారంగ సమస్యల పరిష్కార డిమాండ్లతో ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపునిస్తే దానిని విఫలం చేయడానికి ముందస్తుగా అరెస్టు చేసిన నాయకత్వాన్ని విడుదల చేయాలని కోరారు. పైన తెలిపిన డిమాండ్లను పరిష్కరించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ కోరుతుంది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నాయకులు హేమంత్, రవి, విగ్నేష్ మరియు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.






## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**బీ ఆర్ యస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ మాజీ చైర్మన్ మాదా శ్రీనివాస్ తెలంగాణ స్టేట్ బిఆర్ఎస్ , యూత్ వింగ్ & ఏ జెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా జుబేర్ పాషా గారు వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ గారు మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, నూనె కుమార్ యాదవ్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి పి ఎస్ సి చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా గుంటకు రాజు మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గోలి సంతోష్ కుమార్ ఉమర్, సాయిబాబా, ఎల్లం, నరేష్ ఎండి కరీం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## పాఠశాలల, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారముకై ఎమ్మార్వో కు మెమోరండం

**సిద్దిపేట పవర్ మద్దూరు జూలై 24**



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర పిలుపుమేరకు భోజన విరామ సమయంలో మద్దూరు మండలంలో ఎమ్మార్వో కార్యాలయం నందు దీర్ఘ కాలముగా ఉన్నటువంటి పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకై ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి మండల రెవెన్యూ అధికారికి మెమోరాండంను సంఘాల(DTF UTF TPTF)బాధ్యులు బాకీచంద్ర భాను,రంగు రాజ మల్లు, బొంగు చంద్రారెడ్డి అందజేశారు.

ఈ సందర్భంగా సంఘ బాధ్యులు మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలని జిహెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి అని జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చూడాలన్నారు అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్స్ అన్నింటిని విడుదల చేయాలన్నారు ఏకీకృత సర్వీస్ నిబంధన రూపొందించి డిఇఓ డిప్యూటీ డి ఇ ఓ ఎం ఈ ఓ డైట్ బీఎడ్ కళాశాలల అధ్యాపకుల ఖాళీలను శాశ్వత నియామకాలు చేపట్టాలన్నారు జూనియర్ లక్ష రూపాయల పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్లకు 40 శాతం వాటాను పునరుద్ధరించాలని తెలిపారు సిపిఎస్ ను రద్దుచేసి యుపిఎస్ ను పునరుద్ధరించాలని చెప్పారు అమలు చేయాలని జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదులు చేయాలని డిమాండ్ చేశారు వీటి పరిష్కారానికి దశలవారీగా ధర్నాలు ర్యాలీలు చేయడం జరుగుతుందని తెలిపారు కావున మండల రెవెన్యూ అధికారి కార్యాలయము నందు ఉపాధ్యాయ సంఘ పోరాట కమిటీ జిల్లా మండల బాధ్యులు బాకీ చంద్ర భాను, రాజమల్లు, చంద్రా రెడ్డి, మల్లేశం, నర్సింలు, రఫ్ఫత్, రవి, విష్ణు , మండల రెవెన్యూ కార్యాలయం మద్దూరు నందు ఆర్ఐ రమేష్ మెమోరండమును అందజేశారు ఇట్టి సమస్యలన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మెమోరండం ద్వారా అందజేయాలని వారిని కోరారు

